సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 20 జనవరి 2025 పేజీలు 8

## నయనానందం..
# శ్రీగోదా రంగనాథుల కళ్యాణం


గోదా గోకులంలో నిర్వహించిన శ్రీ గోదా రంగనాథుల కళ్యాణోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

- గోదాగోకులంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వాతావరణం
- ఇక శ్రీగోదా రంగనాథులకు నిత్యకళ్యాణం
- ధార్మికసేవలు ప్రశంసనీయమన్న టిజి.వెంకటేష్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** శ్రీగోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణోత్సవం నయనానందకరంగా సాగింది. కర్నూలు నగర శివారులోని గోదాగోకులం ఆవర ణంలో ఆదివారం మిగతా 2లో

## రైతులను నట్టేట ముంచిన
# గ్రామ విఆర్‌ఏ..?

- అవినీతికి అక్రమాలకు పాల్పడిన వైనం..
- పాసుపుస్తకాలు ఇప్పిస్తానంటూ రూ.లక్షల్లో వసూళ్లు..
- పోలీసులను, మండల తహాశీల్దార్ , గ్రామ సర్పంచ్‌కు విషయం తెలిపిన బాధితులు
- సమస్య పరిష్కారం కాకపోతే కర్నూలు జిల్లా కలెక్టర్‌ను, ఆదోని జాయింట్ కలెక్టర్‌ను ఆశ్రయిస్తామంటున్న బాధితులు

2లో


గ్రామ విఆర్‌ఏ ఇప్పించిన నకిలీ పట్టాలను చూపుతున్న బాధితులు

- మూడు పోస్టాఫీసుల్లో స్టాంపులు నిల్..
- రెండు నెలలైనా కొలిక్కి రాని రెవెన్యూ స్టాంపులు
- రూపాయి విలువ చేసే స్టాంప్ కోసం వినియోగదారుల విలవిల
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదవానిని ఒకప్పుడు సెకండ్ బాంబే అనే పిలిచే వారు. ఈ సెకండ్ బాంబేలోనే రూపాయి విలువ చేసే రెవిన్యూ స్టాంపుల కొరత ఏర్పడింది. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న సమేతలా మారిందనే అంశంపై సూర్య పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం..ఆదోనిలోని బార్ పేట, ఖాజీపూర, బ్రిడ్జి వద్ద ఉన్న మెయిన్ పోస్టాఫీసుల్లో స్టాంపుల కొరత దాదాపు రెండు నెలలు కావస్తున్నా, మిగతా 2లో

## పోస్టాఫీసుల్లో
# రెవెన్యూ స్టాంపుల కొరత..





మెయిన్ పోస్టాఫీసు

## రీ సర్వే రాళ్లపై
# ఇంకా జగన్ బొమ్మలు


సర్వే రాళ్లపై ఇంకా జగనన్న పేర్లు


బండి ఆత్మకూరు మండలంలోని లింగాపురంలో నిల్వ చేసిన సర్వే రాళ్లు

6లో

- ప్రభుత్వాలు మారిన తీరు మారని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ అధికారి
- సభలు,గ్రామాలకు తిరగడానికే పరిమితమైన డిఐఒయస్‌లు
- కింది సాయి సిబ్బందికి తలనొప్పిగా మారిన జగనన్న సర్వే రాళ్లు
- సిబ్బందిపై తన మాటల తూటాలతో విరుచుకుపడుతున్న ఏడి..?

## ఆర్.టి.ఐ అర్జీలకు తప్పుడు సమాచారం పంపిన పరిపాలన అధికారి

- అర్జీలను క్షుణ్ణంగా చదవకుండా జావాబు పంపిన జిల్లా పంచాయతీ పరిపాలన అధికారి
- ఆరు అర్జీలకు ఒక్కదానికి మాత్రమే సరైన సమాధానం పంపిన వైనం
- తెలుగు బాషలో ఉన్న అర్జీలకు సరైన సమాధానం ఇవ్వడంలో అధికారి నిర్లక్ష్యం
- తన లేఖ ద్వారా ఉచిత సలహాలు ఇస్తూ వెనక్కి పంపుతున్నాడంటూ బాధితుడి ఆగ్రహం
- పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలో ఆర్.టి.ఐ. అర్జీలకు విలువ లేదా అంటున్న అర్జీదారుడు
- ప్రభుత్వాలు మారిన అధికారులలో మార్పు రాలేదంటూ అర్జీదారుడి ఆవేదన

6లో



సూర్య

సోమవారం | 20 జనవరి 2025

# నయనానందం..శ్రీగోదా రంగనాథుల కళ్యాణం

(మొదటి పేజి తరువాయి)

స్వామి వార్ల కళ్యాణోత్సం ఆకాశమంత పందిరి కింద... భూదేవంత పీటలపై వేదపండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్షంగా కళ్యాణోత్సవాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అనుగ్రహ భాషణం చేశారు. 'చూచువారలకు చూడముచ్చటగా' అంటూ సినీ గేయ రచయిత చెప్పినట్లుగా పెళ్లి పీటలెక్కిన శ్రీగోదా రంగనాథ స్వాములను చూసేందుకు రెండు కళ్లు సరిపోలేదంటే అతిశయోక్తి



నయనానందకరంగా సాగిన శ్రీ గోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం

శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి శ్రీకారం చుట్టారు. ఇకపై గోదాగోకులంలో నిత్యకళ్యాణం నిర్వహించబోతున్నట్లు స్వామి ప్రకటించారు. ఇక్కడ 365 రోజులు స్వామి, అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

**గోదా గోకులం ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయం : టి.జి.వెంకటేష్ :** శ్రీ గోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవానికి హాజరైన రాజ్యసభ మాజీ సభ్యులు టి.జి.వెంకటేష్ మాట్లాడుతూ ఆలయం అందిస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ప్రశసంనీయమని కొనియాడా రు.



కల్యాణోత్సవానికి హాజరైన టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్



కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

కాదు. వేలాది మంది భక్తులు ఆధ్యాత్మికనందంలో మునిగితేలారు. వేద పండితులు రమేష్ భట్టాచార్యులు, కిరణ్ భట్టాచార్లు, లక్ష్మీనారాయణ భట్టాచార్యులు, మహేశాచార్యుల వేదపఠనం ఆద్యంతం భక్తి పారవశ్యంలో మునిగితేలేలా చేసింది. శ్రీగోదా గోకులంలో ఇకపై ప్రతి రోజూ స్వామి, అమ్మవార్లకు నిత్యకళ్యాణం నిర్వహించాలని నిర్ణయించారు. ఆదివారం కళ్యాణోత్సవానికి హాజరైన ముగ్గురు జీయర్ స్వాములు గోదాగోకులంలో ఇకపై ప్రతిరోజూ స్వామి వార్లకు నిత్యకళ్యాణం చేయాలన్న సంకల్పానికి శ్రీకారం చుట్టారు. తిరుమల తర్వాత నిత్యకళ్యాణం నిర్వహించే ఆలయాల్లో గోదాగోకులం నిలవబోతోంది. కళ్యాణోత్సవంలో భాగంగా వేదపండితులు సభాప్రార్థన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, గోత్ర ప్రవరలు, పాదప్రక్షాళన, కన్యాదానం, మంగళాష్టకాలు, గుడజీలకరం, మాంగళ్య పూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణం, వారణమాయిరం, మాలమార్పిడి, శాత్తుముర్రై, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

**నిత్యకళ్యాణం- పచ్చతోర ణానికి శ్రీకారం:** విశ్వకళ్యాణ శ్రేయస్సుకై గోదాగోకులం కేంద్రంగా నిత్యకళ్యాణం పచ్చతోరణ కార్యక్రమానికి

ఆలయంలో ప్రశాంతత దొరుకుతుందని, జీయర్ స్వాముల ఆశీర్వాదాలు కూడా దొరుకుతాయని, గోదాగోకులం పవిత్ర పుణ్యక్షేత్రం అవుతుందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెద్దలు తమతో పాటు తమ చిన్నారులను కూడా తీసుకురావాలని, వారిలో భక్తిభావం పెరగాలని ఆయన సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వారు దూరమవుతున్న కారణంగా సనాతన సాంప్రదాయం వారికి తెలియకుండా పోతుందని గుర్తించాలని ఆయన చెప్పారు. గోదాగోకులం నిర్వాహకులకు తానెప్పుడూ అండగా నిలబడ తానని ఆయన చెప్పారు.

**అలరించిన అన్నమయ్య సంకీర్తనలు:** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టి.సాయిరాం, ఎం.బాలస్వామి, వై.రమణ కళాబృందం ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తులను అలరించాయి. సందర్భోచితంగా కీర్తనలను వారు ఆలపించారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, పారిశ్రామికవేత్త టి.జి.శివరాజ్, తెదేపా నాయకుడు పెరుగు పురుషోత్తంరెడ్డి, గోదాగోకలం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజుగుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, ఎం.రాంభూపాల్‌రెడ్డి, ఇటిక్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసుల్లో రెవెన్యూ స్టాంపుల కొరత..

(మొదటి పేజి తరువాయి)




బార్ పేట పోస్టాఫీసు



ఖాజీపూర పోస్టాఫీసు



స్టాంపుల కౌంటర్ వద్ద ఖాళీ కూర్చీ

జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలుతలెత్తుతున్నాయి.కేవలం రూపాయి విలువ చేసే స్టాంపుల కోసం వినియోగదారులు, కస్టమర్లు కార్యాలయాల చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నారు. గత నెల క్రితం జిల్లా పోస్టల్ అధికారి ఇన్‌స్పెక్షన్ చేసి అలా వచ్చి అలా వెళ్ళిపోయారు. ఆ అధికారి కూడ రెవిన్యూ స్టాంపుల గురించి ఊసే ఎత్తలేదన్నారు. గతంలో రెవిన్యూ స్టాంపులు ఉన్నప్పుడు బ్యాంకర్లకు వెయ్యి చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో అధికారిణి విధులు నిర్వహిస్తున్న సమయంలో విచ్చల విడిగా ఎన్ని కావాలంటే రెవిన్యూ స్టాంపులను విక్రయించే వారు. ఆ అధికారిణి కూడ రిటైర్డుమెంట్ అయ్యారు. అప్పటి నుండి ఈ రోజు వరకు స్టాంపుల కొరత ఏర్పడుతూనే ఉంది. మూడు నెలల క్రితం మనిషికి 20చొప్పున కూడ ఇవ్వడం లేదు. కానీ ఇప్పుడు మనిషికి ఒకటి కూడ ఇవ్వకపోవడం పోస్టల్ అధికారుల నిర్లక్షమా..? లేక సెంట్రల్ ప్రభుత్వం నిర్లక్షమా ప్రజలు, వినియోగదారులు చర్చించుకుంటున్నారు. ఒకప్పుడు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రెవిన్యూ స్టాంపులు ఇచ్చేవారు. ప్రస్తుతం సబ్ రిజిష్టర్ కార్యాలయాల్లో కొరత ఏర్పడినా, పోస్టాఫీసుల్లో దొరికేవి. రూపాయి స్టాంపు లేకపోతే సబ్ రిజిష్టర్ కార్యాలయాల్లో డాక్యూమెంట్ రైటర్లు ప్రామిసరి నోటు, అగ్రిమెంట్ పేపర్ల మీద స్టాంపులు ఖచ్చితంగా అతికించాల్సిందే. కేవలం మెయిన్ పోస్టాఫీసులో స్టాంపుల కొరత ఏర్పడడం శోచనీయం. రూపాయ స్టాంపు కోసం కిరాణ దుకాణంలో, సబ్ రిజిష్టర్ కార్యాలయాల వద్ద ప్రజలు ప్రదిక్షణలు చేస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్టాంపులను సరఫరా చేయాలని ప్రజలు, వినియోగదారులు కోరుతున్నారు.

**పోస్టల్ కార్యాలయ సూపరింటిండెంట్ వివరణ :** ఈ స్టాంపుల కొరత విషయంపై పోస్టల్ కార్యాలయ సూపరింటిండెంట్‌ను వివరణ కోరగా, స్టాంపుల కొరత ఉండడం వాస్తవమేనని, స్టాంపులు వచ్చినప్పుడు అందజేస్తామని సమాధానం ఇచ్చారు.

# ఆలయంలో చోరీ.. కిలో వెండి అపహరణ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇంజేడు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చోరీ జరిగినట్లు ఉయ్యాలవాడ ఎస్సై బిటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం గీతాపారాయణం అనంతరం 10:30 గంటల సమయంలో అర్చకులు వెంకట రమణయ్య ఆలయానికి తాలం వేసి వెళ్లారు. తిరిగి సాయంత్రం 5:30 గంటల సమయంలో గుడికి వచ్చి చూడగా తాలం పగలగొట్టబడింది. గుడి లోపలికి వెళ్లి చూడగా స్వామి వారి వెండి పాదాలు, షటారీ, ఇతర పూజా సామాగ్రి మొత్తం కిలో వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయని తెలిపారు. అర్చకుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రైతులను నట్టేట ముంచిన గ్రామ విఆర్ఏ..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం హులికన్వి గ్రామానికి చెందిన విఆర్ఏ అదే గ్రామానికి చెందిన కొందరు రైతుల వద్ద పొలాలకు సంబంధించిన రికార్డులను ఇప్పిస్తానని మోసం చేశాడని హులికన్వీ గ్రామ రైతులు తెలిపారు.రైతులు తెలిపిన వివరాల మేరకు..పెద్దకడుబూరు మండలం హులికన్వి గ్రామానికి చెందిన విఆర్ఏ బోయ తలారి తిక్కయ్య గ్రామానికి చెందిన కొందరు రైతుల పొలాలకు సంబంధించిన ఓరిజినల్ పట్టాదారు పాసుపుస్తకాలు, ఇంటిపట్టాలు, పంటనష్ట పరిహారం రెవెన్యూ అధికారులతో మంజూరు చేయిస్తానని చెప్పి లక్షలాది రూపాయలు తమవద్దనుంచి వసూలు చేసుకొని చివరకు తమకుఫేక్ పట్టాదారు పాసుపుస్తకాలు డూప్లికేట్ ఇంటి పట్టాలు అంటగట్టాడని తెలిపారు.ఈ విషయమై విఆర్ఏను కలిసి ఫేక్ పట్టాదారు పాసుపుస్తకాలు. డూప్లికేట్ ఇంటి పట్టాలు తమకు వద్దని మేము నీకు ఇచ్చిన డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని బోయతలారి తిక్కయ్య ను నిలదీశామని చెప్పారు. అందుకు తనకు డబ్బులు ఇచ్చినట్లు మీ దగ్గర ఏమైనా ఆధారాలుంటే చూపండి అంటూ తమనే బెదిరింపులకు గురి చేసినట్లు వారు తెలిపారు. తమను నమ్మించి మోసం చేసిన గ్రామ విఆర్ఏ బోయ తలారి తిక్కయ్య పై చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దారు పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. అలాగే బోయతలారి తిక్కయ్య పై చర్యలు తీసుకోవాలని నాలుగైదు రోజుల క్రితం స్థానిక మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈనెల 18వ తేదీన అన్యాయానికి గురైన రైతులు భాదితులు అదే గ్రామ పంచాయతీ సర్పంచ్ చిన్న మహదేవ్ శనివారం నేరుగా మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని బోయ తలారి తిక్కయ్య పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని వారు నిలదీశారు. బోయతిక్కయ్య పై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోలేని పక్షంలో తామంతా కలిసి అదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు అక్కడ నుండి వారు వెళ్లిపోయారు.

# కోట కందుకూరులో పూజలు అందుకున్న అహోబిలేశ్వరులు



కోట కందుకూరులో పర్యటిస్తున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి ఆదివారం కోట కందుకూరు గ్రామంలో పూజలు అందుకుంది. పారువేట ఉత్సవాల్లో భాగంగా కోట కందుకూరు చేరుకున్న స్వామి పల్లకికి గ్రామ పెద్దలు, గ్రామాధికారులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఉదయమే స్వామివారు ఆయా తెలుపులపై ఆశీనులై భక్తుల నుండి పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లకిలో కొలువుదీరిన శ్రీ జ్వాలనరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వామి లను దర్శించుకుని పూజలు చేశారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

# ముగిసిన సంక్రాంత్రి సెలవులు..

**నేటి నుండి స్కూళ్లు పునః ప్రారంభం**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** నేటితో సంక్రాంత్రి సెలవులు పూర్తి కావడంతో బడులు పునః ప్రారంభం కానున్నాయి. దాదాపు పదిరోజులు సంక్రాంత్రి సెలవులు విద్యాశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే నేటితో సెలవులు ముగియడంతో సోమవారం పాఠశాలలు పునః ప్రారంభం కానుండగా ఈ సందర్భంగా విద్యారిని విద్యార్థులు తమ తమ పాఠశాలలకు హాజరు కావాలని విద్యాశాఖ ఆదేశాలు జరి చేశారు.హాస్టల్ చేరే బాల బాలికలు తమ వెంట మాస్క్, రక్త పరీక్ష రిపోర్ట్, శానిటేజర్ తెచ్చు కోవాలని సూచించారు.

# మూత పడుతున్న ఆరోగ్య ఉపకేంద్రాలు

**-పట్టించుకోని వైద్యాధికారులు..- రోగులకు అందని వైద్యం..**

**పెద్దకడుబూరుమేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి స్వంత భవనాలు నిర్మిస్తే అక్కడ తగిన సిబ్బందిని నియమించింది.అయితే ఆరోగ్య ఉప కేంద్రాలలో రోగులకు సరైన వైద్యం అందడం లేదని దీంతో రోగులకు సరైన వైద్యం అందక మెరుగైన వైద్యం కోసం పట్టణాల వైపునకు పరుగులు తీస్తున్నారు. అలాగే ఆరోగ్య ఉప కేంద్రాలలో సిబ్బంది ఎప్పుడు వుంటారో ఎప్పుడు వెళ్ళిపోతున్నారో తమకు తెలియని పరిస్థితి నెలకొందని అయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలాగే ఈ ఆరోగ్య ఉపకేంద్రాలు ఎప్పుడు మూత పడుతునే ఉన్నా వైద్యాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వైద్యాధికారులు కనీసం ఆ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని వివిధ గ్రామాల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా మండలంలో రంగాపురం. దొడ్డిమేకల. చిన్నతుంభళం. కంభళదిన్నే. కల్లుకుంట. తదితరులు గ్రామాలలో కేంద్రాలు సరియైన వేళలకు తెరచు కోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి గ్రామీణా ప్రాంతాలో ఉన్న రోగులకు సరైన వేళల్లో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయాగ్రామాల ప్రజలు రోగులు మహిళలు కోరుతున్నారు.



# రాయలసీమ విముక్తి ఉద్యమానికి ఆజ్యం పోయవద్దు

– సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి



మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు, అమరావతి, విశాఖ ఉక్కులకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులను, విశాఖ రైల్వే జోన్‌ను సాధించడంలో క్రియశీలకంగా వ్యవహరించి సఫలీకృతులైన సీఎం చంద్రబాబు నాయుడు అదే చిత్తశుద్ధితో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను, ప్రాజెక్టులను సాధించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో తుంగభద్ర, కృష్ణా జలాల సంరక్షణ అభివృద్ధి అంశంపై ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో బొజ్జా మాట్లాడుతూ కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి కొన్ని వందల టీఎంసీల నీరు శ్రీశైలం దాటి దిగువకు పోతున్నాయని సీఎం స్వయంగా ప్రకటించారని ఇదే సందర్భంలో కృష్ణా నది ఎండిపోయిందని నదిలో నీరు లేవని ఎబుతూ గోదావరి నుంచి భానకచర్లకు నీటిని మళ్ళిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ఎద్దేవా చేశారు. హక్కుగా ఉన్న నీటిని రాయలసీమ ఏనాడు పూర్తిగా వాడుకోలేదని అందుకు కారణం దశాబ్దాల కింద మొదలుపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాకపోవడం అన్నారు. తుంగభద్ర, కృష్ణా జలాల సద్వినియోగానికి కార్యాచరణ చేపట్టకుండా పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని గోదావరి నుంచి భానకచర్లకు నీళ్లు తెచ్చి ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తామని చెప్పడం ప్రజలను మభ్యపరచడమేనని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనకబడిన జిలాల ప్రత్యేక ప్యాకేజీ సాధించకుండా కడప ఉక్కు, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం, రాష్ట్ర విభజన చట్టంలోని జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాలను రాయలసీమలో ఏర్పాటు చేయకుండా సీమలో ఉన్న విద్యుత్ నియంత్రణ కార్యామలయం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు తదితర కార్యాలయాలను అమరావతికి తరలించాలనే ప్రయత్నం రాయలసీమ ఆత్మగౌరవాన్ని కించపరచడమేన్నారు. ఇప్పటికైనా పాలకులు రాయలసీమ సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డాక్టర్ నాగన్న, రామసుబ్బారెడ్డి, పర్వేజ్, రామచంద్రారెడ్డి, ఖాసిం, గోపాల్‌రెడ్డి, గౌడ్, జనార్ధన్‌రెడ్డి, రహీం, న్యాయవాది కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, ఈశ్వర్, ఎఐటీయుసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, సీపీఐ సీనియర్ నాయకుడు భీమలింగప్ప, ఏఐటీయుసీ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంఠయ్య, రంగన్నలు డిమాండ్ చేశారు. ఆదివారం పత్తికొండ స్థానిక చదువుల రామయ్య భవన్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం రాజప్ప అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఆటో రవాణా రంగ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఆటో కార్మికులపై పోలీసులు, ఆర్టీఏ అధికారులు చలానాలు వేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్, డిజిల్ ధరలను ప్రభుత్వాలు నియంత్రించాలన్నారు. ఆటో కార్మికుల పక్షాన పాలక ప్రభుత్వాలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన ఆటో యూనియన్ నాయకులు రఫీ, విజయ్, వుశేని, చంద్ర, వీరబాష, యమ, పెద్దహాల్తి, ఆటో యూనియన్ నాయకులు ఉచ్చన్న, ఓబన్న, లక్ష్మన్న, సుధా, జూటూరు, జూటూరు యూనియన్ నాయకులు సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జంగమహేశ్వర సంక్షేమ సంఘం క్యాలెండ్ ఆవిష్కరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం జంగమహేశ్వర సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జంగమహేశ్వరులు ఐక్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు విశ్వనాథశాస్త్రి, గంగాధరశాస్త్రి, మల్లేశ్వరయ్య, చంద్రశేఖర్, రుద్రయ్య, రాజశేఖర్, మల్లికార్జునయ్య పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డా.కృష్ణ కుమార్ తెలిపారు. కోవెలకుంట్ల మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలలో పశువులకు సంబంధించి గర్భకోశ వ్యాధులు, చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీన బిజినవేముల, 21న కలుగొట్ల, 22న అమడాల, రేవనూరు, 23న వెలగటూరు, 24న చిన్నకొప్పెర్ల, చౌదరదిన్నె, 25న కోవెలకుంట్ల, పెద్దకొప్పెర్ల, 27న గుళ్లదుర్తి, లింగాల, 28న ఒల్లంపాడు, పొట్టిపాడు, 29న భీమునిపాడు, జోళదోరాసి, 30న గుంజలపాడు, 31న కంపమల్ల గ్రామాల్లో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి తెలిపారు.

# హెల్మెట్ లేని వాహనాలకు జరిమానా

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో నంద్యాల సర్కిల్ సిఐ హనుమంతు నాయక్, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే 21 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే వాహనాలకు ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.



# గో బ్యాక్ అమిత్‌షా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవ మానపరిచే విదంగా మాట్లా డిన కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్‌షా ఆంధ్రప్రదేశ్ పర్యటనను నిరసిస్తూ ఆదివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఆదివారం నగరంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట గో బ్యాక్ అమిత్‌షా అంటూ నినాదాలు చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ హోదాలో ఉన్న అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. వెంటనే ఆయన బహిరంగ క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీ నాయకులు నాగరాజ్‌కుమార్, శ్రీనివాసులు, నాగరాజు,బీసన్న, సోమన్న,బాబయ్య, రామాంజిగౌడ్,వీరయ్య, క్రిష్ణ,రవి,శ్రీను పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష పార్టీ నాయకులు

# విశ్వకర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని విశ్వకర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ అన్నారు. ఆదివారం నగరంలోని శ్రీ అశ్వద్ధా నారాయణ సాయిబాబా మందిరంలో ఓం శ్రీవిరాట్ విశ్వకర్మ యువజన సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ మాట్లాడుతూ విశ్వకర్మలు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్మరంలో పుల్లయ్య ఆచారి, శేఖర్ ఆచారి, బ్రహ్మయ్య ఆచారి, ఎల్లక్రిష్ణ ఆచారి, నరేంద్ర ఆచారి, వీరభద్ర ఆచారి, శివ మోహన ఆచారి, గోపాల్ ఆచారి పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న పార్వతమ్మ

# నూతన కార్యవర్గం ఎన్నిక

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఖజానా, లెక్కల సర్వీసెస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నగరంలోని జిల్లా ఖజానా కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా కుప్పుస్వామి, చెన్నకేశవులు, మోహన్‌కుమార్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా జె.శ్రీనివాసులు, కార్యదర్శి వేణుగోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుబ్బరాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా టి.ఎం.చిన్నయ్య, భార్గవి, షేక్‌దిల్షాద్, కోశాధికారిగా మహమ్మద్‌తారిక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాష్, జాయింట్ సెక్రటరీగా దామోదరమ్మ, నాగార్జునలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలనాటి సునిల్‌కుమార్ పాల్గొన్నారు.



# శివదీక్షధారులకు అన్నదానం ప్రారంభం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని బళ్లారి చౌరస్తాలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శివదీక్ష పరులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించామని కార్యనిర్వహణ అధికారి ఎస్.శోభ తెలిపారు. ప్రతి సంవత్సరం శివదీక్షపరులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నామని పేర్కొన్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. వచ్చే నెల ఫిబ్రవరి వరకు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శ్యామసుందరశర్మ, ఉద్యోగులు ఉమామహేశ్వరగౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# కుక్క కాటుకు గురైతే ఆసుపత్రికి వెళ్లాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిన్నపిల్లలకు పాఠశాలలు సెలవులు ఉండటంతో ఎక్కువమంది పిల్లలు కుక్క కాటుకు గురవుతున్నారని, కుక్క కాటుకు గురైతే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని కర్నూలు ప్రభుత్వాసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇమ్రాన్‌ఖాద్రీ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కుక్క కాటుకు గురైన వెంటనే మంచినీటిలో గాయాన్ని శుభ్రం చేసుకొని అందుబాటులో ఉన్న యాంటిబయాటిక్ లోషన్ రాసుకోవాలన్నా రు. వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకి గాని, సీహెచ్‌సీ గాని వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు. వారు కుక్క కాటు వల్ల పడిన గాయాన్ని బట్టి కోర్సు ప్రకారం వ్యాక్సిన్ అందిస్తారన్నారు. ఎలాంటి పత్యం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి దగ్గరే కుక్కలు పెంచేకునే వారుటటే ఆ కుక్కలకు ముందుగానే వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఇంట్లో మనుషులు కూడా ప్రివ్యాక్సినేషన్ వేయించుకుంటే రేబిస్ వ్యాధి రాకుండా అరికట్టవచ్చున్నారు. అన్ని ప్రభుత్వాసుత్రిల్లో కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్లు అన్ని వేళ్లలో అందుబాటులో ఉన్నాయన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ ఇమ్రాన్‌ఖాద్రీ

# నేడు నగరపాలకలో ప్రజా అర్జీల స్వీకరణ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏమైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఉదయం 10గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డు అందుకున్న

# గురురాజ ఉపాధ్యాయురాలు



అవార్డు అందుకుంటున్న షేక్ బేగం



అవార్డు అందుకుంటున్న మాధవి లత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కోఆర్డినేటర్ షేక్ బేగం జాతీయ స్థాయి ప్రతిభా అవార్డు దక్కించుకున్నారు. సదరన్ ప్రైవేట్ లెక్చ రర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ వారు సావిత్రి బాయి పూలె జాతీయ అవార్డుకు షేక్ బేగంను ఎంపిక చేశారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డా.నాగయ్య ఆధ్వర్యంలో గుం టూరులోని ఏసి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డును అంద జేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా గురురాజ పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ విద్యార్థులను తయారు చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

**బాలా అకాడమీ** హెచ్‌ఎం మాధవి లత సావిత్రి బాయి పూలె ఉత్తమ అవార్డును అందుకున్నారు. 20 ఏళ్లుగా విద్యా సంస్థలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తూ నాణ్యమైన, ఉత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. ఆమె అంకిత భావాన్ని, స్ఫూర్తిని గుర్తించి సావిత్రి బాయి పూలె అవార్డును అందజేయడం జరిగింది.

## రాజకీయ నాయకుడి నుండి సినీ నిర్మాతగా మారిన తోక వెంకటేష్

- డైలాగ్ కింగ్ సాయికుమార్,విలన్ క్యారెక్టర్ మధుప్రకాశ్‌లను కలయిక
- మార్చి నెలలో షూటింగ్ మొదలు..హొళగుంద పరిసర ప్రాంతాలో సినిమా షూటింగ్ ఉంటుందన్న నిర్మాత తోక వెంటేశ్


డైలాగ్ కింగ్ సాయికుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం


విలన్ మధుప్రకాశ్‌తో...


హిరోహిన్‌తో తోక వెంటేశ్ ముచ్చట్లు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** రాజకీయ నాయకుడి నుండి సినీ నిర్మాతగా మారిన హొళగుందకు చెందిన తోక వెంకటేశ్.నూతన చిత్రం నిర్మాణకై ప్రోడక్షన్ నెంబర్-1లో భాగంగా సినీ నిర్మాత తోక వెంకటేశ్ సినీమా నటినటులను సంప్రదించడంలో నిగ్నలైయ్యారు.ఈ చిత్ర నిర్మాణానికి సినీ నిర్మాత తోక వెంకటేశ్ డైరెక్టర్ అజయ్ సూర్య కథను పట్టుకుని ముందుగా సినీ నటుడు డైలాగ్ కింగ్ సాయికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. 50 వసంతాలుగా దిగ్విజయంగా సినీ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా సాయికుమార్‌కు శాల్వకప్పి,పూలమాలను వేసి సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం తియబోయే సినీమా గురించి కథను వారు సాయికుమార్‌కు వివరించారు.ఆయన సానుకూలంగా స్పందిం చారని నిర్మాత,డైరెక్టర్ తెలిపారు.అనంతరం బాహుబలి ఫేమ్,రాజాదిగ్రేట్ ప్రముక విలన్ క్యారెక్టర్ మధుప్రకాశ్ కలిశారు.ఆదేవిధంగా హిరోహిన్‌ను కలిసి సినీమా గురించి ముచ్చటిం చారు.ఈ సినీమాకు హిరోను గౌరి నాయుడిని ఖరారు చేశామని హిరోహిన్‌ను ఇంకా ఖరారు చేయలేదన్నారు.మార్చి నెలలో సినీమా షూటింగ్‌ను మొదలు పెడుతున్నట్లు నిర్మాత తోక వెంకటేశ్ తెలిపారు.హొళగుంద పరిసరప్రాంతాల్లో మరి కోన్ని ప్రాంతాల్లో సినీమా షూటింగ్ చేస్తామన్నారు. సినీమా టైటిల్ మరిన్ని పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. సినీ యూనిట్ సభ్యులు ఎరిగేరి వీరేశ్,ఖాదర్‌బాషా, గోవర్ధన్,కుప్పగల్లు శ్రీను. నాగేశ్,రహంతుల్లా పాల్గోన్నారు.

## నాటక రంగాన్ని ప్రోత్సహించాలి



**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** నాటక రం గాన్ని ప్రోత్సాహించాలని శ్రీశైలం ప్రాజెక్టు డి ప్యూటీ కలెక్టర కొండయ్య, రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ మోహన్ అన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కనకపు ష్యరాగం నా టకాన్ని ప్రదర్శించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాఘన రచిం చిన ఈ నాటకాన్ని ఎస్.కె.మిశ్రో దర్శకత్వం వహించారు. ఈ నాటకం ఎన్నో ప్రదర్శనల్లో ప్రదర్శమితై అవార్డులను అందుకుంది. ఈ కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు యాగంటి, ఈశ్వరప్ప, క్రిష్టఫర్, ఈశ్వరయ్య, ఇనాయతుల్లా పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రమభణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి



**పాణ్యం, మేజర్ న్యూస్:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం యస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమభ ణ్యేశ్వర స్వామి సన్నిదిలో నంద్యాల రెవెన్యూ డివిజనల్ అదికారి విశ్వనాథ్‌కుటుంబ సభ్యుల తో కలిసి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, అదికార సిబ్బంది ఆలయమర్యాదల తో స్వాగతం పలికి శ్రీ స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి శేష వ స్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో జయరాముడు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, పాల్గోన్నారు.

## 23న ఆయుష్ యోగా, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లోని ఆయుష్ యోగా సెంటర్‌లో రెడ్‌క్రాస్ సొసైటి, ఆయుష్ యోగా సేవా సమితి సభ్యుల సంయుక్త సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి నంద్యాల జిల్లా చైర్మెన్ దస్తగిరి, రెడ్‌క్రాస్ సొసైటి ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్, యోగా గురువు ఖండే ఆనంద్ గురూజీలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. వివరాలకు 9989983673, 8977750583 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వార్లకు విశేషంగా పూజలు


స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలంలో ప్రసిద్ద క్షేత్రం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వార్లకు ఆదివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు.స్వామి వారికి అర్చకులు ఉదయాన్నే అభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన,మహమంగళారతి పూజలు చేశారు.అమ్మవారికి కుంకుమ, బండారు అర్చన పూజలు చేశారు.భక్తులు మండల నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హజరైయ్యారు.స్వామి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి మోక్కుబడులు తీర్చుకున్నారు.వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది.వచ్చిన భక్తులకు కమిటి సభ్యులు అన్నప్రసాదం అందించారు.

## నల్లగుండ్లలో ఘనంగా ఉరుసు



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో ఆదివారం హజరత్ సయ్యద్ మునీర్ బాష(మునుస్వామి) ఉరుసు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, సర్పంచ్ గౌరవ సలహాదారుడు నునసారాళ్ల గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు నునసారాళ్ళ రామాంజనేయులు, టీడీపీ నాయకులు దేవదాసుగౌడ్, మహేష్‌గౌడ్, మునీశ్వర్‌గౌడ్ దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్ము వెంకటేష్, తిరుపాల్‌నాయుడు, వెంకట్రామచౌదరి, బర్మా వీరేష్, ఎద్దులదొడ్డి శ్రీనివాసులుగౌడ్, మారెళ్ళ ఈడిగ వెంకటరాముడు, రాంపల్లి శ్రీనివాసులు, గిరిగేట్ల సత్యప్రకాష్, రాముడు, దేవేంద్ర పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు అన్న కుమారుడు డాక్టర్ వంశీక్రిష్ణ రోడ్డు ప్రమాదం లో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ వంశీక్రిష్ణనాయుడు మృతదేహానికి ఆదివారం పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోడుమూరు మాజీ సొసైటీ చైర్మన్ క్రిష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్, రవికుమార్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, లింగమూర్తి, శ్రీనివాసులు, శ్రీరాములు వారి వెంట ఉన్నారు.

## ప్రారంభమైన మారథాన్ వాక్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రన్ ఫర్ హెల్త్, నేషన్ అనే నినాదంతో సంకల్ప కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మారథాన్ వాక్ ఆదివారం ప్రారంభమైంది. ఈ వాక్‌ను ఏపీఎస్పీ డీఎస్పీ మహబూబ్‌బాష, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రతినిధి రామాంజనేయులు ప్రారంభించారు. దేశ సమైక్యత, సోదర భావంతో మెలగాలని కోరుతూ చేసిన ఈ వాక్ ప్రజలకు స్ఫూర్తినివ్వాలని కోరారు. ప్రతిరోజు క్రీడలు సాధన చేస్తే ఫిట్‌నెస్ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప కమిటీ ప్రతినిధులు మహవీర్, చిరంజీవి, నిఖిల్, సునిత, సోని, వీణా, రాకేష్, భువన, ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధి కొండెపోగు చిన్నసుంకన్న, రైఫిల్ షూటింగ్ ఉపాధ్యక్షుడు కరిముల్లా, ఎంఎండిబాష,, హ్యాండ్‌బాల్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆద్యంతం ఆకట్టుకున్న సంఘమిత్ర చిన్నారుల నృత్య ప్రదర్శనలు



వేదికపై సంఘమిత్ర చిన్నారులు పండితుల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు

- 31వ వార్షికోత్సవ వేడుకల్లో అంబరాన్నంటిన సంబరాలు
- వివిధ రూపాల్లో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు


వేదికపై జరిగే ఉత్సవాన్ని తిలకిస్తున్న అతిథులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంఘమిత్ర సమాజానికి సేవ చేస్తూ ...అడవిలో ఉన్న వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తూ తనవంతు కృషిగా అనాధ నిరాశ్రయ చిన్నారులకు చేదోడువాదోడుగా ఉంటూ అవిరాళ కృషితో నేడు దాతల సహకారంతో దినాదినాభివృద్ధి చెందుతున్న సంఘమిత్ర నిరాశ్రయ అశ్రమ 31వ వార్షికోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం పట్టణంలోని ప్రథమనంది ఆవరణంలో ఉన్న వైయస్సార్ కల్యాణ మండపంలో సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, సురేష్‌కుమార్, దాసరి నరసింహారెడ్డిలు హాజరై భరతమాత చిత్రపటానికి మాలార్పన, ధ్వజారోహణ చేశారు. ఆవరణంలో ఏర్పాటు చేసిన సంఘమిత్ర సేవా ఛాయాచిత్ర ప్రదర్శనను ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంఘమిత్ర అధ్యక్షులు కర్నాటి నాగసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర నిరాశ్రిత బాలుర ఆవాసంలో తాను ఒక కుటుంబ సభ్యుడుగా ఉండడానికి గర్విస్తున్నానని, నంద్యాల ప్రాంత ప్రజలకు సపేవ అందించడంలో ముందుంటానని తెలిపారు. శ్రీనివాస్, నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమతోటి వారికి కొంతైనా సహాయ సహకారాలు అందిస్తూ వారి బాగోగులను వారి సమస్యలను అర్థం చేసుకుని భారతావనిని ముందుకు నడపాలని కోరారు. సంఘమిత్ర అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సమితి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నదని భారతదేశ అభ్యున్నతికి ప్రతి విషయంలో సాంప్రదాయంలలో విలువలను పెంచుతూ సైనికుల్లాగా ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని భారతదేశాన్ని ప్రపంచదేశంలో ముందుకు ఉంచాలని వివరించారు. కార్యదర్శి చిలుకూరు శ్రీనివాస్ మాట్లాడుతూ 40చెంచుగూడెంలలో నిరంతర వైద్య సేవలు, ఐఎంఏ మహిళా వైద్యుల సహకారంతో మానసిక ప్రసూతి వైద్య సేవలు, గ్రామీణ యువతలో కంప్యూటర్ లో శిక్షణ అందించడానికి కొత్తపల్లి కేంద్రంగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఆర్‌ఆర్‌బి, బ్యాంక్, కాంపిటీటివ్ పరీక్షల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ అనే భూతాన్ని పారద్రోలి నంద్యాలను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ఎలా పాటుపడాలో వివరిస్తూ ప్లాస్టికాసురుడు అనే చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అలాగే గ్రామీణ అలంకరణలో చిన్నారులు వేసిన నృత్య ప్రదర్శనలు, చెక్కభజన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. బీజేపీ నాయకులు అభిరుచి మధు, డాక్టర్ ఉదయ్‌శంకర్, మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి నీలకంధరా..!

- జాతరలో దొంగలు భయం .. !!
- కారు, ఆభరణాలు, చివరకు పిల్లలు అపహరణ
- ఫోన్ చూయించి చరణ్ అనే పిల్లాడిని అపహరించిన వైనం
- సెల్‌ఫోన్లు లెక్కలేదు..
- నాలుగు రోజులుగా ఒకే తంతు ..
- అంతుచిక్కని వైనం



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎందయ్యా ఇది.. ఎన్నడూ లేని విదంగా మీ చాతర సదండిలో సందిట్లో సడేమియ్యాలు అధికం అయ్యారు..ఉత్సవం పేరు మీది నోరు ఇన్నాళ్లు రాజకీయ నాయకులది .. వారి తంతు వారిదేనా మాకేందుకులే అనుకుంటే ఏకంగా ఈ ఏడాది ఉత్సవాల్లో దొంగల పని దొంగలు కానిస్తూ కార్లు, ఆభరణాలు, చివరాకరకు చిన్న పిల్లల అపహారణ ఎంతదారుణం అయ్యా.. ఇంతలా చెడ్డపేరు వచ్చిపడుతుంది మీ జాతర ఉత్సవానికి .. మీరు మూడోకన్ను తెరిస్తే ఇలాంటివి ఓలెక్కానా అంటూ రోదిస్తున్న వారి పట్ల కాస్తా జాలి చూపించయ్యా.. నీలకంతుడా..

ఈనెల 15వ తేదిన ఎమ్మిగనూరు ఇలవేల్పు శ్రీ నీలకతేశ్వరస్వామి సాతర ఉత్సవంలో ఓ పక్క తేరు లాగేస్తుంటే అదును చూసుకుని దొంగలు చపడ్డారు.. ఏది దొరికినా వదల్లేదు.. అపహరణనే అక్ష్యంగా పెట్టుకుని జాతరలోకి ప్రవేవించినట్లు ఉంది.. ఏదో సెల్ ఫోన్.. బైకు తాళాలు వరకు అయితే ఎక్కడో చెయ్యి జారుతుంటాయి అనుకుంటే జాతరకు ఆమడ దూరంలో ఎమ్మిగనూరు పట్టణ ప్రదాన బ్యాంకు ఆవరణలో ఉంచి వచ్చి జాతర ఉత్సవం తిలకిస్తున్న వారి కారు తాళాలు ఎత్తుకెళ్లి కారునే అపహార్చిరు అంటే దొంగలు ఎంత పన్నాగంలో ఉన్నారో అర్థం అవుతుంది.. ఇక ఓ మహిళ గొంతులో 3 తులాల బంగారు గొలుసు కూడా పొయ్యిందని సామాజిక మాద్యమాల్లో చక్కర్లు కొడుతుంది.. ఇదిలా ఉండగా ఓ మహిలతో కలిసి ఓ వృద్దుడు ప్రభుత్వ వైద్యశాల దగ్గర ఆటాడుకుంటున్న 5 ఏళ్ల బాలుడిని సెల్‌పోన్ చూయించి అపమరించారు.. ఇది అక్కడున్న దుకాణాల్లో సిసి పుటేజ్లలో రికార్డు లయ్యింది.. వీటి ఆదారంగా ఎమ్మిగనూరు పట్టణ పోలీసులు విచారణ వేగవంతం చేపడుతున్నారు.. ఓ హోటల్‌లో వంట మనిషిగా ఉన్న నాగవేణి దంపతులకు నలుగురు ఆడపిల్లల సంతానం అనంతరం ఒకే ఒక్క పుత్రుడు జన్మించారు. ఈజాతరలో వారి పిల్లాడు చరణ్ తప్పిపోవడంతో కుటుంబసభ్యులు లభోదిబోమంటున్నారు. వారు ఇచ్చి,న పిర్యాదు మేరకు ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ డాక్టర్ నాయక్ బిచారణ ముమ్మరం చేసి అక్కడ ఉన్న దుకాణాల్లో సిసి పుటేజ్‌లు తనికీ చెయ్యగా చరణ్ అపహరణకు గురి అయినట్టు వెల్లడి అయ్యింది. ఇలా అనేక దొంగతనాలు ఈ జాతరలో జరగాయి.. ఇక చిల్లర దొంగలకు కొదువ లేదనే చెప్పవచ్చు నాలుగు రోజులుగా జాతరలో తిరుగుతున్న అల్లరి మూకల పని ఇంకోలా ఉంది.. వ్యాపారులు వారి చేష్టల వల్ల లభోదిబో మంటున్నారు.

**తల్లి చెంతకు చరణ్‌ను చేర్చిన పోలీసులు 24 గంటల్లో చేదన**

జాతర సంర్భంగా ప్రభుత్వ వైద్యశాల సమీపంలో అపహరణకు గురి అయిర బోయ నాగవేణి దంపతుల ఏకైక కుమారుడు చరణ్‌ను ఎమ్మిగనూరు పోలీసులు 5 బృందాలుగా రంగంలోకి దిగి తల్లి చెంతకు చేర్చారు. 24 గంటల్లో బాలుడు ఆచూకి అంతా సామాజిక మాద్యమాలలో మీడియా, ప్రజల సహకారంతో అడుగులేసి ముందుకు పోయామని అందుకే పిల్లాడి ఆచూకి చాలలా త్వరలో కనుగొన్నాం అంటూ ఎమ్మిగనూరు అర్బన్ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ డాక్టర్ నాయక్కులు వెల్లడించారు. జిల్లా పోలీస్ బాస్ బిందూ మాదవ్, డిఎస్పి ఉపేంద్ర ఆదేశాలతో కేసును వేగవంతం చేదిండం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి దర్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.

# ప్రారంభమైన యాగంటి శివ దీక్ష

## – దీక్ష స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని


శివదీక్ష స్వీకరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి వారి శివదీక్ష ఆదివారంనాడు ప్రారంభమైంది. నంద్యాల జిల్లా వైకాపా అద్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదివారంనాడు యాగంటి క్షేత్రానికి చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల దీక్షను స్వీకరించారు. గత 34 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వారు ఈ దీక్షను పాటిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఒ చంద్రుడు , ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం ఉపాద్యక్షులు దస్తగిరి రెడ్డి, కోశాధికారి రామారెడ్డి, పాతపాడు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల వీరంగంతో.. భయాందోళనలో ప్రజలు



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల మండల కేంద్రంలో వీధి కుక్కలు తరచుగా ప్రజలపై, చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రజలు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీధి కుక్కలను చంపితే పాపం అని అధికారులు చెప్తూ చేతులు దులుపుకుంటున్నారు. వీధి కుక్కలను అరికట్టి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలను తీసుకెళ్లి అడవిలో వదిలేయాలని ప్రజలు కోరుతున్నారు. గత రెండు నెలల్లో 100 మందికి పైగా దాడికి గురయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# డోన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కోట్రికే హరికిషన్



**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కోట్రికే హరికిషన్, యువజన సంఘం అధ్యక్షులుగా కామిశెట్టి విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్యవైశ్య భవనం నందు ఆర్యవైశ్య సంఘం ఎలక్షన్ కమీషన్ చైర్మన్ కోట్రికు వెంకటఫణిరాజ్, సభ్యులు మురారి నరసింహయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసులుశెట్టిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం , యువజన సంఘం ఎన్నికలలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నుకోబడిన వారి పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుందని, వీరు త్వరలో నూతన బాడీని ఏర్పాటు చేసుకున్న తరువాత వీరి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# ఈనెల 23వ తేదిన మండల సర్వసభ్య సమావేశం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఈనెల 23వ తేది గురువారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ప్యాపిలి మండల ప్రజాపరిషత్‌లోని అందరూ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని, అలాగే ఆయా ప్రభుత్వ శాఖలకు సంబందించిన అధికారులు సైతం తప్పక హాజరుకావాలన్నారు. ఈ సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి హాజరౌతారన్నారు.

సూర్య



# పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే బీవీతోనే సాధ్యం

**పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు..టీడీపీ నాయకులు మన్సూర్ బాషా**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరుపట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డితోనే సాధ్యమవుతుందని టీడీపీ నాయకులు మన్సూర్ బాషా పేర్కొన్నారు. ఆదివారం అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాన ఆరు నెలలోనే పట్టణాన్ని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఎంతో రూపు రేఖలు మారుస్తున్నారన్నారు. గుంతలుపడ్డ రహదారులకు పూడ్చి కొత్త రోడ్లు వేయడంతో పాటు ఎమ్మిగనూరు శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా పట్టణ ప్రధాన రహదారుల్లో ఎన్నడూ లేనివిదంగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి వెలుగులు నింపారన్నారు. మరోపక్క కోట్ల రూపాయల నిధులు తీసుకోచ్చి పట్టణంలోని 34 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి పట్టణ ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఒక్క రోడ్డు కూడా సక్రమంగా వేయలేదని ఆరోపించారు. శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి వచ్చిన భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టి విజయవంతం చేశారన్నారు. శ్రీనివాస సర్కిల్ నుండి కమిటీ రోడ్డు వరకు కొత్త రోడ్డు వేయడంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో నూతన అందాన్ని వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో పట్టణం మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వం 60 వేలకు పైగా చేరిందన్నారు.

# దివ్యాంగుల దీర్ఘకాలిక జబ్బులకు మందులు పంపిణీ

**దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు సహకరిస్తాం:**

**వైద్యులు భార్గవర్ధన్ రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు**

**దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం : డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఇరవై మంది దివ్యాంగులకు నెలవారి అవసరమైన 15 వేల రూపాయల విలువచేసే మందులను నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు భార్గవర్ధన రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు అతిథులుగా పాల్గొని దివ్యాంగులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు దీర్ఘకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని,భవిష్యత్తులో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. వైద్యులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం శాలువా, జ్ఞాపికలతో సత్కరించి అభినందించింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యక్రమాల సమన్వయకర్త ఎం.పీ.వి.రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రీ సర్వే రాళ్లపై ఇంకా జగన్ బొమ్మలు

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** నాడు వైకాపా ప్రభుత్వంలో రీ సర్వే ప్రచార పిచ్చికి గత ఆగస్టు నెలలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పై పేర్లను బొమ్మలను తొలగించేలా ఆమోదించిన జిల్లా అధికారులలో రవ్వంత కూడా చలనం లేకుండా పోయింది. జగనన్న భూరక్ష శాశ్వత భూహక్కో పథకం కింద రీ సర్వే చేపట్టి ప్రతి భూమి హద్దు దగ్గర రాళ్లను పాతారు. ప్రతి రాయి మీద వైఎస్ఆర్ జగనన్న భూసురక్షపేరుతో చెడిపోకుండా శాశ్వతంగా ముద్రించారు. అలాగే ప్రతి రాయి పైన జగన్ బొమ్మ ఉండేలా అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు.గత ఎన్నికలలో రిసర్వేరాలపై జగనన్న బొమ్మ లేకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చిన అంతంత మాత్రమే చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక కూటమి ప్రభుత్వం ఆగస్టు నెలలో ఫరీ సర్వే రాళ్లపై జగనన్న బొమ్మలతోపాటు పేర్లు లేకుండా తొలగించాలని అందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించేలా క్యాబినెట్లో ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు ఉన్నతంగా ఉన్నప్పుడు వాటిని పాటించాల్సిన జిల్లా అధికారులు నిద్రావస్థలో ఉండటంతో ప్రభుత్వం లక్ష్యం నీరు గారి పోతుందనే విమర్శ వెలువత్తుతుంది. అందుకు చక్కటి ఉదాహరణ మండలంలోని జి లింగాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిల్వ చేసిన రాళ్లు నంద్యాల జిల్లావ్యాప్తంగా, మండలాలలో ఎంచుకున్న గ్రామాలలో అవసరం మేరకు రీసరేరాలను నిల్వ చేయాల్సి ఉండగాఅసలుకు మాత్రం రీ సర్వే కు ఎంపిక చేయని గ్రామాలలో రాళ్లను నిల్వ ఉంచడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటివరకు జరిగిన నాలుగో విడత వరకు రీ సర్వేకు ఎంపీక కూడా కానీ జిసి పాలెం గ్రామానికి సంబంధించి 720 సర్వే రాళ్లను లింగాపురం సచివాలయ ఆవరణలో నిల్వ చేయడం విమర్శలకు తావిస్తుంది. గతంలో తహసిల్దార్లకు, మండల సర్వేయర్లకు సమాచారం ఇవ్వకుండా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ అధికారులు కాంట్రాక్టర్లతో ఇష్టానుసారంగా పలు గ్రామాలలో డంప్ చేశారు. సరి చేయాల్సిన నేటి అడిషనల్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ అధికారి నిర్లక్ష్యంలో ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. నియోజకవర్గం లో ఉన్నడిస్టిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు గ్రామాలలో సభలకు వచ్చామా, వెళ్ళామా అన్నట్లు ప్రవర్తిస్తుండడం కోసమెరుపు.తమ సర్వే శాఖపై పూర్తిస్థాయిలో పట్టు పెంచుకోవలసిన జిల్లా అధికారి4 చేతులెత్తేయడం ఒక ఎత్తయితే, తన శాఖకు సంబంధించిన కింది స్థాయి నుంచి మండల స్థాయి డివిజన్ స్థాయి సర్వే అధికారులపై మాటల యుద్ధం మొదలుపెట్టారని జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లా అధికారి తీరు పట్ల అసహనంగా ఉన్న కింది స్థాయి సిబ్బంది ఒకరోజు తమ విధులకు పెన్ డౌన్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

**మహానంది మండల సర్వేయర్ నిర్లక్ష్యమే కారణం :**

మండలంలోని కడమ లకాల్వ గ్రామంలో సార్వత్రికఎన్నికల ముందుసర్వేరాళ్లను మండల అధికారులకు కనీస సమాచారం లేకుండా కాంట్రాక్టర్ 12 వందల రాళ్లను దించేసి వెళ్లారు. గతంలో బండి ఆత్మకూరు మండల సర్వేయర్గా పనిచేసిన అధికారులు సమాచారాన్ని అప్పటి సర్వే ఉన్నత అధికారులకు తెలుపగా, కడమల కాల్వ గ్రామంలో నిల్వ చేసిన రాళ్లను మహానంది మండలం గోపవరం గ్రామాలలో రి సర్వేకోసం ఉపయోగించుకోవాల్సిందిగాఅప్పటిఅధికారులు సూచిం చారు. అంతేకాకుండా ప్రతి సర్వే రాయికి ప్రభుత్వం నుండి మహా నంది మండలం తహసిల్దార్కి నిధులు సమకూరాయి. కానీ ఇప్పటివరకు కడమలకాల్వ గ్రామంలోనే సర్వే రాళ్లు ఉండడం విశేషం. దీనిపై అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ అధికారి జయరాజ్ కి వివరణ కోరగా మహానంది మండల సర్వేయర్ నిర్లక్ష్యానికి నిదర్శనం అని సమాధానం ఇచ్చారు.

# ఉమ్మడి జిల్లాల సిపిఎం ఉద్యమ నిర్మాత కామ్రేడ్ టీ.నరసింహయ్య

**పాములపాడు,మేజర్ న్యూస్:** పాములపాడులోని సిపిఎం పార్టీ ఆఫీసు నందు. సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా ఉద్యమ నిర్మాత. కామ్రేడ్. టీ నరసింహయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుబి.రామేశ్వరరావు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. ఎం నరసింహ నాయక్. మండల కార్యదర్శి సామాన్న పూలమాలేసి నివాళులర్పించారు. మండల నాయకులు బాలయ్య అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ. సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా పార్టీ నిర్మించడంలో మొదటి వ్యక్తిగా ఉన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజా సంఘాల నిర్మించడంలో ఆయన ఎనలేని కృషి చేశాడు. ఆయన పుట్టింది బ్రాహ్మణ సనాత ధర్మంలో ఉన్న. ఉపాధ్యాయవృత్తిలో ఉంటూ. సమాజాన్ని సోషలిస్ట్ భావాల వైపు తీసుకెళ్లాలని. తన భార్య. టి లచ్చుమ్మ గారు అనేవారు. భార్యమాట కట్టుబడి. ఉపాధ్యాయుని వృత్తి వదిలేసి. వామపక్ష భావజాలంతో. జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ సురుకైన నాయకుడిగా పేరుపొందాడు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి బయటికి వచ్చి. ఉమ్మడి జిల్లాలో మార్సిస్ పార్టీని నిర్మించడంలో ఎన్ని వడుకుదుడుకులు. వచ్చిన లెక్కచేయకుండా తన ఎత్తిన ఎర్రజెండా దించకుండా కొన ఊపిరి పోయేంతవరకు ఈ జిల్లాలో విస్తారంగా గ్రామాల్లో సిపిఎం పార్టీ శాఖలను నిర్మించినటువంటి నాయకుడు. టి నరసింహ సార్ గారు అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్ బాలయ్య అధ్యక్షా జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. డి. సామన్న. మండల నాయకులు. ఎం రాజు. ఎస్సార్ రమణ. ప్రజా సంఘాల నాయకులు. అంకన్న. సర్ఫుద్దీన్. వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.




# ఆర్.టి.ఐ అర్జీలకు తప్పుడు సమాచారం పంపిన పరిపాలన అధికారి

**వెల్దుర్తి ,మేజర్న్యూస్ :** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయాతి కి చెందిన లక్షల విలువ చేసే స్థలాల గురించి వెల్దుర్తి పట్టణం కు చెందిన నాయకంటి లక్ష్మన్న అనే వ్యక్తి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు తేది : 19. 11.2024 న నెం.కె.యూ.ఆర్ 202411191940 గా ఫిర్యాదు చేయడమ జరిగిందని సదరు ఫిర్యాదు మేరకు కర్నూల్ డివిజినల్ పంచాయాతి అధికారి గారు ఫిర్యాదారుడు లేకుండా విచారణ చేసి తన కింది స్థాయి అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారం అధారంగా మూడు ఫోటోలతో కూడిన 44 పేజీల మధ్యంతర రిపోర్ట్ ను తన లేఖ మేరకు ఆర్.ఓ.సి. నెం.69/పి.టి.ఎస్/ఎ1/2024, తేది : 29.11.2024 న జిల్లా పంచాయతి అధికారి వారి సమర్పించడం కరిగినదని సదరు నివేదికను పరిగణలోకి తీసుకోని జిల్లా పంచాయాతి అధికారి ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ఫిర్యాది నెం.కె.యూ.ఆర్ 202411191940తో పాటు మూడు ఫిర్యాదులను కలుపుకొని సమస్య పరిష్కరించి నట్లు అర్జిలను క్లోజ్ చేదం జరిగినది ఫిర్యాదారుడు తెలిపాడు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాది నెం.కె.యూ.ఆర్ 202411191940 తో పాటు మూడు ఫిర్యాదులను కలుపుకొని సమస్య పరిష్కరించినట్లు అప్లోడ్ చేసిన ఎండార్స్మెంటులను సదరు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని సదరు నివేదికలోని తప్పులను ఎత్తి చూపుతూ నిజమైన పత్రాలను సచివాలయాల నుండి సేకరించి ఆర్.టి.ఐ ద్వార తేది : 8.12.2024 న జిల్లా పంచాయితి ప్రజా సమాచార అధికారి మరియు పరిపాలన అధికారి పంపుచు కర్నూల్ డివిజినల్ పంచాయతి అధికారి గారి తప్పుడు నివేదిక అని అందుకు రుజువుగా పత్రాలను జత చేసి తదుపరి గైకోనబోతున్నా చర్యల గురించి ఆర్.టి.ఐ. కింద సరైన జవాబు ఇవాలని కోరుచు , మరో అర్జిలో కర్నూల్ డివిజినల్ పంచాయతి అధికారి మూడు ఫోటోలతో కూడిన 44 పేజీల మధ్యంతర రిపోర్ట్ను తన లేఖ మేరకు ఆర్.ఓ.సి. నెం.69/పి.టి.ఎస్/ఎ1/2024, తేది : 29.11.2024 న జిల్లా పంచాయతి అధికారి వారి సమర్పించిన నివేదికను జిల్లా పంచాయాతి అటెస్టెటెడ్ చేసిన నకలు కాపీలు ఇవ్వాలని ఆర్.టి.ఐ కింద కోరడమైనది అర్జిదారుడు తెలిపారు.అందులకు జిల్లా పంచాయితి ప్రజా సమాచార అధికారి మరియు పరిపాలన అధికారి తేది : 26.12.2024 రెండు ఆర్.టి.ఐ లకు జవాబు పంపుచూ ఒకే జవాబు ను తన రెండు లేఖల ద్వార రెండు అర్జిలకు అడగని సమాచారం ను జత చేస్తు పూర్తీ గా తప్పుడు సమాచారం పంపారాని ఇంత నిర్లక్ష్యంగా సమదానం ఇస్తున్నా అధికారులను జిల్లా పంచాయాతి కార్యాలయపు చరిత్రలో చూడలేదని అర్జిదారుడు తీవ్ర మైన విమర్శలు చేయుచున్నాడు. జిల్లా పంచాయతి అధికారి గారు స్వయంగా సంతకం చేసిన ఎండార్స్మెంట్ నకలు కాపీలను అటెస్టెటెడ్ చేసి ఎందుకు ఇవ్వడం లేదో ఆశ్చర్యకరంగా వుందని తన కింది స్థాయి అధికారులు తయారు చేసిన 44 పేజీల నివేదికను ఆర్.టి.ఐ కింద ఇచ్చి ప్రజల ముందుట బయట పెట్టాడానికి ఎందుకు ముందుకు రావడం లేదనేది ప్రశ్న. తమ అధికారుల తప్పిదాలు బయట పడి తమ ఉద్యోగాలు పోయి ఎక్కడ ఇబ్బందులు వస్తాయనే దోరణి లో సదరు ప్రజా సమాచార మరియు పరిపాలన అధికారి అర్జిదారుడికి పంపిన ప్రత్యుత్తరం లో 1 -19-22 పేజీలు పంచాయాతి కార్యదర్శి వెల్దుర్తి వారు సమర్పించినవి కనుక సదరు పేజీలను సదరు అధికారి దగ్గర అటెస్టెటెడ్ చేసి తీసుకోమని ఉచిత సలహా ఇస్తు, 8-18 పేజీలను మండల రెవెన్యు అధికారి వారు నిజనిర్ధారణ సదరు కాపీలను సచివాలయం నుండి తీసుకోని అర్జి కి జతచేసినట్లు తెలిపారు. చేసిన తదుపరి మండల రెవెన్యు అధికారి కోరి అటెస్టెటెడ్ కాపీలు పొందవచ్చని తమ లేఖ ద్వారా ఉచిత సలహా ఇస్తున్నారని అర్జిదారుడు వాపోతూ మూడు ఫోటోలతో కూడిన 44 పేజీల నివేదికను జిల్లా పంచాయతి అధికారి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాది నెం..కె.యూ.ఆర్ 202411191940 తో పాటు మూడు ఫిర్యాదులను కలుపుకొని సమస్య పరిష్కరించినట్లు సదరు నివేదికలను ఎందుకు తన ఎండార్స్మెంటు ద్వార అప్లోడ్ చేయాలని అదే నివేదికలను వెల్దుర్తి పంచాయాతి కార్యదర్శి అప్లోడ్ చేస్తే సరిపోయేది కదా అని ఆర్.టి.ఐ అర్జిదారుడు ప్రశ్నిస్తునాడు.

ఇకనైన తెలుగు భాషలో వున్నా ఆర్.టి.ఐ లను క్షుణ్ణంగా చదివి అర్జిదారుడు కోరిన సమాచారం పంపాలని అప్పిలేట్ అధికారి మరియు జిల్లా పంచాయాతి అధికారి వారికి అర్జి పెడుతునట్లు అర్జిదారు తెలిపారు. అదే విధంగా మండల స్థాయి లో రెవెన్యు శాఖ మరియు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లోని ప్రజా సమాచార అధికారులను ఏదైనా సమాచారం ను ఆర్.టి.ఐ కింద కోరిన ఆర్.టి.ఐ నిభంధనల మేరకు గడువు లోగా సమాచారం ఇవ్వడం లేదని ఈ అధికారులు తెలుగు భాషలో వున్నా అర్జిలను చదివి అర్థం చేసుకోవడం విఫలం అయి ఎదో మొక్కుబడిగా సమాచారం పంపుతున్నారని ఈ అధికారులు తెలుగు భాషలో వున్నా ఆర్.టి.ఐ చట్టం-2005ను చదివి అర్జిదారులకు సరైన సమాచారం పంపలాని అర్జిదారుడు కోరుచున్నాడు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణా కేంద్రానికి రూ.60లక్షల స్థలం విరాళం


స్థలం పత్రాలను గురూజీకి అందిస్తున్న ప్రశాంత్ కుమార్ కుటుంబ సభ్యులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణా కేంద్రం నిర్మాణం కోసం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ రూ. 60లక్షలు విలువ చేసే 18 సెంట్ల స్థలాన్ని విరాళంగా అందించారు. ప్రశాంత్‌కుమార్ తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు రామమూర్తి 20 ఏళ్ళ క్రితం క్యాన్సర్‌తో ఇబ్బంది పడ్డారు. అయితే బెంగుళూర్‌లోని ఆర్ట్‌ఆఫ్ లివింగ్ కేంద్రంలో సుదర్శన క్రియ, మెడిటేషన్ కోర్సు సాధనతో క్యాన్సర్‌ను జయించారు. ఇందుకోసం ఎంతోమంది అనారోగ్యాలకు, యువతకు ఉపయోగకరంగా ఉండటం కోసం వెల్దుర్తి పట్టణంలో ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ శాశ్వత శిక్షణా కేంద్రం ఏర్పాటుకు 44వ నెంబర్ జాతీయ రహదారి సమీపంలోని తొగర్చేడు రహదారిలోని తన స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో బెంగుళూర్‌లోని అంతర్జాతీయ ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యాలయానికి ఆదివారం వెళ్ళి భారతదేశ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీరవిశంకర్ గురూజీని కుటుంబ సభ్యులతో కలిశారు. అనంతరం రూ. 40లక్షలు విలువ చేసే స్థలాన్ని గురూజీకి అందించడంతో ప్రశాంత్‌కుమార్ కుటుంబ సభ్యులను గురూజీ అభినందించారు. స్థలం కేటాయింపు అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణా కేంద్రాని నిర్మాణం చేపట్టి శాశ్వతంగా ట్రైనీ ఏర్పాటు చేస్తామని గురూజీ తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అలాగే ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి సైతం స్థల పరిశీలన చేస్తారని తెలిపారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాడుతాం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** వాల్మీకుల చిరకాల వాంఛ అయినటువంటి ఎస్‌టి ఆశయసాధన కోసం చేసే పోరాటంలో వాల్మీకి న్యాయవాదులు కొత్తపంథాకు నాంది పలికారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మేధావివర్గాన్ని ఏకం చేసేందుకు డోన్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది శీలం భాస్కర్‌నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆ మేరకు ఆదివారం పట్టణంలోఇన ఆర్అండ్‌బీ అతిథి గృహంలో భాస్కర్‌నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా వాల్మీకి న్యాయవాదుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మొదటగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వాల్మీకి న్యాయవాదులు తమ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు చేయనున్న పోరాటంలో అనుసరించాల్సిన ప్రణాళికలపై వారి అభిప్రాయాలను, సూచనలను తెలియజేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటం చేసేందుకు న్యాయవాదులు, ఉద్యోగులు, మేధావివర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలని వారు అభిప్రాయపడ్డారు. కర్నూలుకు చెందిన సీనియర్ న్యాయవాది


ఐక్యమత్యాన్ని చాటుతున్న వాల్మీకి న్యాయవాదులు, మేధావివర్గాలు

నాగభూషణంకు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే వరకు అంచెలంచెలుగా పోరాటం చేస్తామని ముక్తకంఠంతో వారు నినదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సర్జన్ డాక్టర్ మాధవకృష్ణ, న్యాయవాదులు కృష్ణమూర్తి, శివరామకృష్ణ, రాజేష్, మీనిగ కుమారి, వెంకటేశ్వర్లు, రంగస్వామి, వీరేష్, ఆనంద్, మోహన్, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కేటగిరి ఎడ్ల పోటీల విజేత నారాయణపురం

**ముగిసిన ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన పోటీలు**
**బహుమతులను అందజేసిన టీడీపీ నాయకులు**


బహుమతులను అందజేస్తున్న నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన పోటీలను మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం సీనియర్ విభాగంలో జరిగిన ఎడ్ల లాగుడు పోటీల్లో ఏ. నారాయణపురం కు చెందిన మహమ్మద్ ఫరీద్ కు చెందిన ఎడ్లజత 2830 అడుగుల దూరం లాగి మొదటి స్థానంలో నిలిచడంతో రూ. 1 లక్ష బహుమతి దక్కింది. అలాగే ధర్మవరం సుబ్బారెడ్డికు చెందిన ఎడ్లజత 2822 అడుగుల దూరం లాగి రెండోస్థానంలోనిలిచి రూ. 75 వేలు బహుమతి దక్కింది. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన చంద్రభూబుల్ రెడ్డికు చెందిన ఎడ్లజత 2447 అడుగుల దూరం లాగి మూడో స్థానంలో నిలిచి రూ. 50 వేలు బహుమతి దక్కించుకున్నారు. అలాగే గార్లదిన్నెకు చెందిన రామాంజినేయులు ఎడ్లజత 2430 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో నిలిచి రూ. 30వేలు బహుమతి దక్కించుకున్నారు. అలాగే పొద్దుటూరుకు చెందిన సుబ్బమ్మ ఎడ్లజత 2111 అడుగుల దూరం లాగి 5వ స్థానంలో నిలిచి రూ. 20 వేలు బహుమతిని దక్కించుకున్నారు. ఈ బహుమతులను రియల్‌ఎస్టేట్ వ్యాపారి భాస్కర చంద్రశేఖర్ చేతులు మీదుగా అందజేశారు. టీడీపీ నాయకులు ఎమ్మిగనూరులో జరిగే ఎద్దుల పోటిల్లో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొనడం సంతోషకరమన్నారు. రైతులసంక్షేమానికి కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం వచ్చాక రైతులు సుభి క్షంగా ఉన్నారని పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


బండలాగుడు పోటీల్లో పాల్గొన్న ఎద్దులు

**అసాధారణ సంతానోత్పత్తి సంరక్షణ**

# ఫెర్టీ9 ఫెర్టిలిటీతోనే సాధ్యం

**కర్నూలుక్రైం మేజర్‌న్యూస్ :** అసాధారణ సంతానోత్పత్తి సం రక్షణ ఫెర్టీ9 ఫెర్టిలిటీతోనే సాధ్యమని ఆ సంస్థ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులో అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఫెర్టిలిటీ కేర్ ను ఫెర్టీ తెచ్చిందని ఫెర్టీ9 కర్నూలులోని ఐవిఎఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సుశ్రుత తెలిపారు. ఈ మేరకు వారు నూతన సెంటర్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో సంతాన ఉత్పత్తి సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్ కు అను గుణంగా అవసరాలు తీరుస్తూ కొత్త సదుపాయం తమ ఇంటికి చేరువ లోనే అత్యాధునిక సాంకేతికతలు, చికిత్స పొందేలా చేస్తుందన్నారు. నైపుణ్యం కలిగిన సంతానోత్పత్తి నిపుణులు, సహాయకులు బృందం మద్దతుతో ఈకేంద్రం సంపూర్ణమైన వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తుందన్నారు. మేము జంటలను ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేలా చేయడం, తల్లిదండ్రులుగా మారాలని వారి కలను సాగరం చేసుకునేందుకు ఉత్తమ అవకాశం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వారి ఆశలు, కొత్త ప్రారంభాలకు ఇదొక చక్కటి నిదర్శనం అన్నారు.

# సంక్రాంతి పండుగ బహుమతులు పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నగరదోణ సుధీర్ అధ్యక్షతన 7 నియోజకవర్గాల బ్రాహ్మణ మహిళలకు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా న్యాయవాది, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తులసిరెడ్డి, వెంకటరామరాజు, నాగరాజారావు, తదితరులు పాల్గొన్నారు. సుధీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశం తో సంక్రాంతి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

# తెలుగు రసగుళికలు 'వేమన పద్యాలు'




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సమాజంలోని అసమానతలపై, మూఢనమ్మకాలపై తన అక్షరాస్త్రాలను సంధించిన సాహితీ ధీరుడు వేమన అని సాహితీ స్రవంతి నంద్యాల జిల్లా అధ్యక్షుడు యం.శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో యోగివేమన జయంతి ఉత్సవాలను నంద్యాల పింగళిసూరన శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కవులు,ఉపాధ్యాయులు, సాహితీ స్రవంతి సభ్యులు వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ "ఎంత చదువు చదివి ఏమేమిజేసినా, హీనుడవగుణంబు మానలేడు" అంటూ వేమన చదువు కంటే సంస్కారం ముఖ్యమని తన పద్యాల ద్వారా యువతనుహెచ్చరించారన్నారు.తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో నాటుకుపోయిన అంధ విశ్వాసాల పై వేమన సంధించిన పద్యాలన్నీ చురకత్తుల వంటివని, వేమన పద్యాలలోని హితోక్తులను మనిషి తన జీవితానికి అన్వయించుకుంటే మంచి వ్యక్తిత్వంపొందడం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సంసిద్ధమయ్యే అభ్యర్థుల కోసం సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి 10 స్టడీ ప్యాడ్ లను పింగళి సూరన శాఖా గ్రంథాలయంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ శ్రీధర్, కవులు మాబుబాషా, మధుసూదన్, ప్రసాద్, సాహితీ స్రవంతి సభ్యులు, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఏడి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 31 వరకు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక పశువైద్యశాల లో ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా లేగ దూడలకు పాముల మందు, పశువులకు జలగ మందు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు, పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించనున్నామన్నారు. మండలంలోని మొత్తం గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 20న మండలంలోని పెద్దబోధనం గ్రామంలో వైద్యాధికారి సాయిబాబా, చిన్నవంగలిలో వైద్యులు దీపాకుమారి ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పశు వైద్యులతో కూడిన రెండు బృందాలు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి సేవాలందిస్తారన్నారు. గ్రామ స్థాయి పశు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే పశుపోషకులు, పాడిరైతులకు తెలియజేశారని అన్నారు. పాడి రైతులందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలద్వారా తమ పశువులకు తగిన వైద్య సేవలు పొందవలసిందిగా కోరుతున్నామన్నారు.

# మానవత్వం చాటుకున్న తోటగేరి యువకులు

**– అనాథ సాధు శవానికి అంత్యక్రియలు చేసిన యువకులు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో ఎదుటి వ్యక్తిని కూడా పలకరించలేనంత సమయం లేకుండా బిజి బిజి జీవితం గుడపుతున్న తరుణంలో ఓ అనాథ సాదు శవానికి అంత్యక్రియలు చేసి యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. యువత అంటే చెడు వ్యసనాలకు బానిసలై సమాజం పట్ల బాధ్యత లేకుండా విచ్చల విడిగా జీవనం సాగిస్తున్నారనే దానికి చెంపపెట్టులా సమాధానం చెబుతు అనాథ శానికి బాధ్యతగా అంత్యక్రియలు చేశారు. యువత అంటేనే నేడు సమాజంలో తాగుడు, జూదం, మత్తు పదార్థాలకు బానిసయ్యారనుకునే వారు. సమాజంలో సేవలో మేము సైతం అంటూ యువత ముందుకు రావడంతో ఎస్ఐ నారాయణ రెడ్డి, ఎస్ఐ శంకర్ రెడ్డితో పాటు ప్రజలు యువతను అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ శివార్లలోని చక్రం హోటల్ సమీపంలో భిక్షాటన చేసుకునే ఓ సాదువు ఉన్నట్లుండి కుప్పకూలి పడిపోయి మృతి చెందాడు. అది గమనించిన పట్టణంలోని తోటగేరికి చెందిన యువకులు అనాథ సాదు శవానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు చేశారు.

# సైక్లింగ్ పోటీల్లో రాణిస్తున్న వీరేశమ్మ

**-జాతీయ సైక్లింగ్ పోటీలకు ఎంపిక**
**-వర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు**



**సి.బెళగల్ స్పోర్ట్స్ న్యూస్ :** సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన జి.వీరేషమ్మ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైంది. అందులో భాగంగా ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు పాట్నాలో జరిగే జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు నేడు రాష్ట్రస్థాయి నుంచి పాల్గొనే బృందాలతో కలిసి జి.వీరేషమ్మ జాతీయస్థాయి పోటీలకు బయలుదేరారు. సి.బెళగల్ మండలానికి చెందిన వీరేశమ్మ జాతీయ స్థాయిలో సత్తా చాటి మండలానికి, చదువుతున్న పాఠశాలతో పాటు మంచి పేరు తీసుకరావాలని ఉపాధ్యాయులు, బురాన్ దొడ్డి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# వృద్ధునికి అంత్యక్రియలు నిర్వహించిన 'ఆ నలుగురు'

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నుండి బనగానపల్లెకు పోయే రహదారిలో గల కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద వెంకటసుబ్బయ్య( 70) వృద్ధుడు శనివారం మృతిచెందాడు. ఆయన భార్య కూతురులు ఆ నలుగురు స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు వస్పూరు భాషను సంప్రదించగా వారితో పాటు సభ్యులు హెచ్ కొట్టాల గ్రామ స్మశాన వాటికలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. సభ్యులు, నాగేశ్వరరెడ్డి, లక్ష్మీరాఘవ, అక్బర్, డాక్టర్ సద్దాం, షేక్షావలి, మధువిక్రమ్,పాల్గొన్నారు.

సూర్య

సోమవారం | 20 జనవరి 2025

# గ్రామ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్



ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో రూ. 8లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారాన్ని ఆదివారం కేఈ శ్యామ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కూసినేని రవి, కూసినేని శేఖర్‌లు డ్రమ్స్ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు నుససారాళ్ల రామాంజనేయులు, టీడీపీ నాయకులు దేవదాసుగౌడ్, మహేష్‌గౌడ్, మునీశ్వర్‌గౌడ్, కొమ్ము వెంకటేష్, తిరుపాల్‌నాయుడు, వెంకట్రామ్‌చౌదరి, శ్రీనివాసులుగౌడ్, బర్మా వీరేష్, ఈడిగ వెంకటరాముడు, బొందిమడుగుల మోహన్, ప్రతాప్‌యాదవ్, లింగనేనిదొడ్డి రాముడు, దేవేంద్ర పాల్గొన్నారు.

# బెల్లపు ఊట ధ్వంసం – కేసు నమోదు

**– సిద్దాపురం గ్రామ సమీపంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి పోలీసులు**

**– 30 లీటర్ల నాటుసారా, 11 ద్విచక్రవాహనాలు సీజ్**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి నాటుసారా తయారు చేస్తున్న బట్టీలను, తయారికి సిద్దంగా ఉన్న బెల్లపు ఊటను ద్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ రాము, ఎస్ఐ నారాయణ రెడ్డిలు తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ ఆదేశాలు, డిఎస్పి రామాంజి నాయక్ సూచనల మేరకు సిద్దాపురం గ్రామం, అటవీ ప్రాంతంలో కార్డెన్ సర్చ్‌నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో నాటుసారా తయారు చేస్తున్న బట్టీలను, సారా తయారికి సిద్దంగా ఉన్న 16 డ్రమ్ములలోని 3వేల లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేయడం జరిగిందన్నారు. అలాగే 30 లీటర్ల నాటుసారాను, పత్రాలు సరిగా లేని 11 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. పోలీసుల రాకను గమనించిన సారా తయారు చేస్తున్న ఏసుబాబు అక్కడి నుంచి పరారవ్వడంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు. నాటుసార తయారు, విక్రయం, రవాణ చట్టరీత్య నేరమని, సారాను వృత్తిగా ఎంచుకున్న వారు సారా తయారిని మానుకోవాలన్నారు. మండలంలోని సిద్దాపురం గ్రామంలోనే ఎక్కువ శాతం సారా తయారు చేస్తున్నారని, సారా తయారిని మానుకోక పోతే ఎంతటి వారైనా సరే సహించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే సారాను నిర్మూలించేందుకు గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నాటుసారా తయారి బట్టీలను ధ్వంసం చేస్తున్న సిఐ, రాము, ఎస్ఐ నారాయణ రెడ్డి

## ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసిన విజనరీ నాయకుడు సిఎం చంద్రబాబు

**డోన్, మేజర్‌న్యూస్ః** ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసిన విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని డిపిసిజిజెఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గురువయ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవరకొండ మురళీధర్, అధ్యాపకుడు ప్రభుచరణ్‌లు అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయుటకు మన విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 1998లో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయు అర్హత గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి జూనియర్ అధ్యాపకులుగా నియమించారన్నారు. అప్పటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తూ రెగ్యులరైజ్ అయ్యి ప్రొబేషన్ డిక్లేర్ చేయబడి అధ్యాపకులు జీఓ నెంబర్ 302 ద్వారా ఉమ్మడి సీనియారిటీ ప్రతిపాదికన ప్రిన్సిపాల్‌గాను, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగాను ప్రమోషన్ పొందుతూ ఉన్నారన్నారు. 2005, 2008, 2011, 2013, 2018 సంవత్సరాలలో ఈ విధంగా ప్రమోషన్ పొందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ గాను, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారులుగాను, జిల్లా వృత్తివిద్యా అధికారులుగాను, రీజినల్ జాయింట్ డైరెక్టర్లుగాను, బోర్డులో వివిధ పదవులలో పదవి విరమణ కూడా చేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వ పరిపాలనలో 2019 నుండి 2024 వరకు ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వలేదని, కానీ హడావుడిగా ఎలక్షన్ కోడ్‌వచ్చిన ముందు రోజు అనగా మార్చి 15వ తేదిన డిపిసి అధ్యాపకులను పక్కనపెట్టి సర్వీస్ రూల్స్‌ను తుంగలో తొక్కి, 302 జీఓను అతిక్రమించి ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా, సీనియారిటీ లిస్టును బయటపెట్టకుండా, అభ్యర్థుల సర్వీస్ వెరిఫికేషన్ చేయకుండా, అనర్హులైన వారికి మరియు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వారికి 197 మందికి మార్చి 15వ తేదిన అడ్డదారిలో ప్రమోషన్ ఇచ్చారన్నారు. కావున అక్రమ ప్రమోషన్‌లను రద్దు చేసి మాకు న్యాయం చేయాలని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి డిపిసిజిజేఎల్ఏ అధ్యాపక బృందం మౌన సత్యాగ్రహ దీక్ష చేపడుతుందన్నారు. కేవలం ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సత్వరం డిపిసి అధ్యాపకులకు న్యాయం జరుగుటకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుటకు విజయవాడలో ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయం ఎదుల ఈనెల 22వ తేది డిపిసి అధ్యాపకులు ఒక రోజు సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టడం జరుగుతుందనే న్యాయాన్ని ఆర్థిస్తూ అన్ని వర్గాల మద్దతు కోరడం జరుగుతుందన్నారు.

## ఉమామహేశ్వరుల సన్నిధిలో కమలాపురం ఎమ్మెల్యే



చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి కమలాపురం శాసన సభ్యులు పుట్టా క్రిష్ణచైతన్య రెడ్డి సతీసమేతంగా ఆదివారం స్వామి వారిని దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు వేద మంత్రాలతో వారికి సాదర స్వాగతం పలికారు. ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆలయ అధికారులు శాల్వతో సత్కరించి స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రుడు, ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోట్లను పరామర్శించిన మంత్రి బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకొని రావడంతో హైదరబాద్‌లోని కోట్లా ఇంటికి వెళ్లి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి వారిని పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



కోట్లను పరామర్శిస్తున్న మంత్రి బి.సి

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట సమీపంలో లారీ బైక్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన దూదేకుల బాబు ప్రమాదవశాత్తు లారీ కింద పడటంతో తలపై లారీ టైర్ ఎక్కి వెళ్లగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామ నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గొప్ప దార్శనీకులు యోగివేమన

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** సమాజాన్ని చైతన్య పరచిన యోగి వేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త అని జిల్లా కలెక్టర పి.రంజిత్‌బాష అన్నారు ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వేమన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, అత్యంత సులభంగా తేలికైన పదజాలంతో రచించిన వేమన పద్యాలు అన్ని తరాల ప్రజలు అంగీకరించడం ఆయన రచనల గొప్పతనం అన్నారు. సమాజంలో ఉన్న దురాచాలపై ఆనాడే తన పద్యాలతో సమాజంలో చైతన్యం రగిలించారన్నారు. తెలుగుభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి వేమన పద్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌వో వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఇన్‌చార్జి సీపీవో భారతి, ఇన్‌చార్జి సెట్కూరు సీఈవో దీప్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

**– ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలోని రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి ప్రశాంతంగా జీవించాలని పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ నేర చరిత్ర ఉన్న వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక పనులకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కర్నూలు వాసికి డాక్టరేట్



మహేశ్వరరెడ్డిని అభినందిస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని కేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ అధ్యాపకుడు డాక్టర్ కె.మహేశ్వరరెడ్డికి డాక్టరేట్ అందుకున్నారు. కె.మహేశ్వరరెడ్డి తెలివైన పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేయడం ద్వారా పబ్లిక్ సెక్టార్ సామర్థ్యాన్ని మెరుగుపరడం అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఉత్తరప్రదేశ్ జె.ఎస్.యూనివర్సిటీ డాక్టర్ పి.సూరి బాబు ఆధ్వర్యంలో ఈ పరిశోధన చేశారు. క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.సాయిగోపాల్ అభినందనలు తెలిపారు.

## ఖజానా లెక్కల సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడుగా చంద్రశేఖర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఖజానా లెక్కల సర్వీసెస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా శాఖకార్యవర్గ ఎన్నికలు ఆదివారం జిల్లా ఖజానా కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ప్రభుదాస్, సహా య ఎన్నికల అధికారిగా సురేష్, అనిల్‌లు వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసరాజు, అసోసియేట్ అధ్యక్షులుగా తేజబాబు, వైస్ అధ్యక్షుడుగా సుమలత, భాస్కర్‌రెడ్డి, దినేష్‌కుమార్‌లు, కోశాధికారిగా శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలుగా బి.మురళీకృష్ణుడు, ప్రవీణ్‌కుమార్, సుభాషిణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

